# 'కానీ' పాతదే కాని

ఓ రోజు ఉదయాన్నే మా సుభద్ర వదినకు ఓ పాత కానీ దొరికింది. ఇంక ఆవిడ సంతోషం ఇంతా అంతా కాదు. తెలిసిన వాళ్ళందరికీ ఆ కానీ చూపించి మురిసిపోయింది. విక్టోరియా మహారాణీ బొమ్మ ఆ కానీమీద వుండటంచేత మరీ ప్రత్యేకత సంపాదించింది ఆ కానీ. పాత నాణాలను సంపాదించి దాచడం మా వదినకు, హాబీ, నయాపైసా నాణాలు మరీ కొత్తవవడంచేత ముచ్చటపడి అవీ జాగ్రత్త చేస్తోంది; ఖర్చు పెట్టడానికి ఒప్పుకోదు.

పాత నాణాలనూ దాచేసి, కొత్తనాణాలనూ కాజేసి నాదగ్గర నై పైసా, చేశావని అన్నయ్య రోజూ అంటాడు. కాని, వాటిని వదిన బైటకుతీయదు.

పైసా నై, అంటుంది.

మా వదినకు పాత కాని దొరకడం పెద్ద విశేషం కాదు కాని అసలు ఈ కాని చాలా మరీ చిత్రంగా కనబడుతుంది. చాలామంది నిత్యజీవితంలో, కాని, అనేమాటను రోజుకు కొన్ని వందలసార్లు వాడుతూఉంటారు!

"కాని," అనే ఊతపదం జోడించనిదే సంభాషణ సాగదు. పౌరాణిక విషయాలు మాట్లాడినా సాంఘిక విషయాలు మాట్లాడినా 'కాని', పాత్ర గొప్పదనే చెప్పాలి; కాని ఒక్కొక్కసారి ఎబ్బెట్టు అనిపిస్తుంది.

> **"అచ్చుతప్పు"**
>
> ప్రెస్సులో చాలా కాలం కంపోజిటర్ గా పని చేసిన ఒకడు ఉద్యోగంపోయి హోటల్లో సర్వరుగా చేరాడు. ఒకరోజున ఒక ఆసామీ అతన్ని పిలిచి "ఏమయ్యా, ఈ దోసకాయపప్పు నిండా ఏమిటో జీవాలున్నాయేమిటి?" అని గద్దించాడు.
>
> సర్వరు ఏమాత్రం తొణక్కుండా "అచ్చుతప్పండి. ఆవాలుండాలి," అన్నాడు.



జకార్తా (జావా) మ్యూజియంలోని గణేశవిగ్రహం

ఫలానాపని, తొందరగా చేయమని చెప్పడానికికూడా, 'కాని', కావలసినదే, ముందా పని కాని, కాని, అంటారు.

ధర్మరాజు సత్యసంధుడే. కాని; 'అశ్వత్థామ హతఃకుంజరః,' అనే అబద్ధాన్ని సమయానికి ఆడేశాడు. భీముడు బలవంతుడే కాని; మహా బడాయి. సత్య హరిశ్చంద్రుడు నిత్య సత్యవ్రతుడే కాని! ఏమంత ప్రయోజకుడు కాదనిపిస్తుంది. శ్రీ శ్రీరామచంద్రుడు సీతాదేవియందు ఎక్కువ ప్రేమ కలవాడే కాని! మా తల్లిని అడవులకు పంపించేశాడు, హనుమంతుడు మహాబలవంతుడే కాని, నీవు బలవంతుడవురోయ్ అని ఇంకొకరు జ్ఞాపకంచేస్తోవుండాలి.

ప్రతిభావంతురాండ్రయిన రుద్రమ్మా, మొల్ల, మల్లమ్మా, మా జాతివారేనని చెప్పుకోవడమే కాని! మనకు ప్రతిభ లేదు, చెప్పుకోగా చెప్పుకోగా,

స్త్రీ స్వాతంత్ర్యం అంటే అతనికి యిష్టమే, కాని! భార్యను ఎక్కడకూ వెళ్ళనివ్వడు.

సంఘం అంటూ ఒకటివుంది. కాని! సభ్యులు తక్కువ.

మోచర్ల సుబ్బలక్ష్మి

మీటింగు అంటూ నోటీసువస్తుంది కాని మీటింగు జరగదు. ఎందుచేతని అడక్కండి అదంతే.

గ్రంథాలయం అంటూ పేరుకివుంది కాని! గ్రంథాలు లేవు.

మంత్రులు వాగ్దానాలు విరివిగా చేస్తారు కాని! ఆ వాగ్దానాలు ఆచరణలో పెట్టరు.

రూపాయకునూరు నయాపైసలన్నమాటే, కాని! అన్ని వస్తువుల ధరలూ విపరీతంగా పెరిగిపోతోన్నాయి.

ప్రయివేటు మేష్టారు పాఠాలు బాగా చెప్తారు కాని! రోజూ రారు.

రాజ్యం పిన్నికి సాహిత్యమంటే సరదాయే కాని, ఏమీ చదువదు.

ఆవిడ చంద్రహారం చేయించుకొందిట, ఆరు వందలైందంటోంది. కాని! అంతవుంటుందంటావా? గోపాలకృష్ణ బి. ఏ. మొదటి తరగతిలో ఉత్తీర్ణుడైనాడు. కాని! కవిత్వం పట్టుకు దేవులాడుతాడు. మన చాకలి బట్టలు ఉతికాడు కాని! తేలేదు; కొన్ని తెచ్చాడు. కాని! అవి మనవి కావు.

మా అబ్బాయి మంచి చురుకైనవాడే కాని చదవడు.

మెలకువ వచ్చేసింది కాని! లేకపోతే ఇంకా నిద్రపోదును.

కాళ్ళు లాగేయి కాని, లేకపోతే ఇంకా పరిగెట్టి వుండేవాణ్ణి.

వంట అయిపోయింది. కాని, కూర వండాలి. మొన్న సినిమాకు వెళ్లేమన్నమాటే కాని, సినిమా ఏమీ బాగోలేదు. కడుపు నిండిపోయిందికాని; లేకపోతే ఇంకా తిందును.

ఈ కథ హాస్యసంచికకు రాస్తోన్నానన్నమాటేకాని, ఇది హాస్యమంటారా? కానీ, చదవండి.

"చదివాము. బాగానే ఉందికానీ, మరీ బడాయిలెద్దూ" అనకండేం!

నా పేరు రాయకపోదును కాని, బాగుందంటారని ఆశగా ఉంది. నా పేరు మోచర్ల సుబ్బలక్ష్మి, మా ఊరు భీమవరం. ★